క్లుప్తంగా

గుంతల పూడ్చివేత



ఖానాపురం : నర్సంపేట–కొత్తగూడకు వెళ్లే ప్రధాన రహదారిపై ఖానాపురం మండలంలోని పాకాల అటవీ ప్రాంతం మధ్యలో భారీగా గుంతలు ఏర్పడ్డాయి. దీంతో అటుగా వెళ్లే ప్రయాణికులు అనేక సందర్భాల్లో కిందపడిపోయారు. వర్షాకాలంలో మరిన్ని ఇబ్బందులు ఏర్పడతాయనే ఉద్దేశంతో ముందస్తు చర్యల్లో భాగంగా ఆదివారం ఖానాపురం ఎస్సై పిట్టల తిరుపతి అశోక్‌నగర్ గ్రామస్తుల సహకారంతో గుంతలను పూడ్చివేయించారు. వాహనదారులుఎస్సైకు కృతజ్ఞతలు తెలిపారు.

విరాళం అందజేత

రాయపర్తి : మండలంలోని మైలారంలో ఇటీవల నిర్మించిన రామాలయంలో రామలక్ష్మణ సీతాదేవి విగ్రహాలకు ఇత్తడి కవచాలను చేయించడానికి గాను ఆలయ ప్రధానార్చకుడు ఆరుట్ల రామకృష్ణమాచార్యులకు ఆదివారం అదే గ్రామానికి చెందిన పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి రూ.లక్ష విరాళంగా అందజేశారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



ఖానాపురం : మండలంలోని భద్రుతండా, మర్నాయి బోడుతండాల కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నుకున్నారు. భద్రుతండా గ్రామ పార్టీ అధ్యక్షుడిగా ఆంగోత్ సురేష్, ఉపాధ్యక్షుడిగా మూడు పాపా, యూత్ అధ్యక్షుడిగా తేజావత్ వెంకన్న, మహిళాఅధ్యక్షురాలిగా మూడు మంజుల ఎన్ని కయ్యారు. అనంతరం జగన్‌మోహన్‌రెడ్డి మా ట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి రాష్ట్రంలోకి అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. మై నార్టీ సెల్ మండల అధ్యక్షుడు ముస్తఫా, ఎంపీటీసీ పూల్‌సింగ్ పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ సంఘం గ్రామ కమిటీ..

పర్వతగిరి : విశ్వబ్రాహ్మణ సంఘం గ్రామ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. మండలంలోని ఏనుగల్ గ్రామ విశ్వబ్రాహ్మణ అధ్యక్షుడిగా అరుగుల రామకృష్ణ, ఉపాధ్యక్షుడిగా కాగితాల శ్రావణ్‌కుమార్‌లు ఎన్నికయ్యారు.

అనారోగ్యంతో బ్యాంకు ఉద్యోగి మృతి



నరేష్ (ఫైల్)

గీసుకొండ : అనారోగ్యంతో బ్యాంక్ ఉద్యోగి మృతి చెందిన సంఘటన మండలంలోని ధర్మారం గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఆడెపు నరేష్(35) వలుండలంలోని ధర్మారం అలహాబాద్ బ్యాంకులో ఆఫీస్ సబార్డినేట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా, కొంత కాలంగా ఆరోగ్యం సరిగా లేకపోవడంతో ఆదివారం మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమారులు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని పద్మశాలి సంఘం జిల్లా అడ్‌హక్ కమిటీ మెంబర్ కృష్ణయ్య, ములుక మల్లయ్య పరామర్శించారు.

ఇరువర్గాలు పరస్పర దాడి

ఇద్దరికి తీవ్రగాయాలు

దుగ్గొండి : ఇళ్ల వద్ద చెత్త విషయంలో ఇరువర్గాలు పరస్పరం దాడి చేసుకున్న ఘటనలో భార్యాభర్తలకు తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్రంలో ఆదివారం జరిగింది. గ్రామానికి చెందిన కొలిపాక సాంబయ్య, పోలోజు సదానందం ఇళ్ల వద్ద చెత్త శుభ్రం చేసుకునే క్రమంలో గొడవపడ్డారు. ఘర్షణ పెద్దగా మారి కొట్లాటకు దారితీసింది. ఈ ఘటనలో కొలిపాక సాంబయ్య, ఆయన భార్య మల్లికాంబకు తీవ్రగాయాలు కాగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మల్లికాంబ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. ఫిర్యాదు చేయడంతో ఇరువర్గాలపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై నవీన్‌కుమార్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి తీవ్రగాయాలు



క్షతగాత్రుడు చంద్రయ్య

వర్ధన్నపేట : రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న ఓ వృద్ధుడిని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడిన సంఘటన ఆదివారం ఉప్పరపల్లి క్రాస్‌రోడ్డు వద్ద చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. ఉప్పరపల్లి గ్రామానికి చెందిన సీనపల్లి చంద్రయ్య ఉప్పరపల్లి క్రాస్ రోడ్డు వద్ద నడుచుకుంటూ వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే క్షతగాత్రుడిని 108 వాహనంలో చికిత్స నిమిత్తం వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

నారు లేదు.. బురద ఉండదు

- పెట్టుబడి తక్కువ.. లాభాలు ఎక్కువ
- రైతులను ఆకర్షిస్తున్న మెట్ట వరి సాగు
- ప్రోత్సహిస్తున్న డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్



కన్నారావుపేటలో మెట్ట వరి సాగు పనులను ప్రారంభిస్తున్న రైతు

నల్లబెల్లి : సంప్రదాయ పద్ధతిలో వరి సాగు చేయాలంటే నారు పోసి, మడుల్లో నీటిని నింపి దమ్ము చేసిన తర్వాత బురదలో నాట్లు వేయాలి. ఇందుకు నీటి వినియోగం అధికంగా ఉంటుంది. అంతే కాకుండా కూలీలు, పెట్టుబడి ఖర్చు ఎక్కువే.. ఫలితంగా రైతులపై ఆర్థిక భారం పడుతోంది. అయినా సమయానికి నాట్లు వేసే పరిస్థితి లేకపోవడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యల నుంచి రైతులను గట్టెక్కించేందుకు శాస్త్రవేత్తలు వాతావరణ మార్పులకు అనుగుణంగా ఇవేమి లేకుండా సాగులో నీటి వినియోగాన్ని, పెట్టుబడి ఖర్చును తగ్గిస్తూ.. పర్యావరణ హితంగా మెట్ట పద్ధతిలో వరి సాగు చేయాలని తమ పరిశోధనలో గుర్తించారు. డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ప్రయోగాత్మకంగా నల్లబెల్లి మండలంలోని కన్నారావుపేటలో అమలు చేసేందుకు శ్రీకారం చుట్టింది. ఈ పద్ధతిలో వర్షాకాలం ప్రారంభానికి ముందు భూమిని చదును చేసి తొలకరి ప్రారంభం తర్వాత ట్రాక్టర్ వెనుక భాగంలో మల్టీక్రాప్ ప్లాంటర్ పరికరాన్ని బిగించి భూమిలో విత్తనాలు వేసి వరిని సాగు చేస్తున్నారు.

లాభాలు..

పొలాన్ని బురద చేసి గొర్రుకొట్టాల్సిన అవసరం లేదు. కేవలం నాలుగు నుంచి ఐదు సార్లు పొడి దుక్కి దున్నితే సరిపోతుంది. నారు మడిలో నారును పెంచాల్సిన అవసరం లేదు. సేద్యంలో కూలీల సమస్య ఉండదు. సన్నరకాలైతే 8 నుంచి 10, దొడ్డు రకాలైతే 10 నుంచి 12 కేజీల విత్తనాలతో కేవలం ఒక గంటలోపే ఒక ఎకరం విత్తనం నాటు అయిపోతుంది. గాలి, వెలుతురు బాగా తగలడంతో చీడపీడల బెడద ఉండదు. రైతులకు కొత్త టెక్నాలజీ దగ్గర చేయడం, మిథేన్ గ్యాస్ విడుదల చేయడం, వాతావరణాన్ని రక్షించడం, పంటల దిగుబడి పెంచాలన్న ఉద్దేశంతో కృషి చేస్తున్నామని రెడ్డీస్ సంస్థ ప్రతినిధులు చెబుతున్నారు. ఇన్ని లాభాలు ఉడడంతో ఫిలిప్పీన్స్‌లోని అంతర్జాతీయ వరి పరిశోధన సంస్థ(ఇరి) శాస్త్రవేత్తల భాగస్వామ్యంతో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఈ నూతన విధానం వైపు రైతులను ప్రోత్సహిస్తోంది. పెట్టుబడి తక్కువ.. దిగుబడి పెరగడంతో ఈ ఏడాది చాలా మంది రైతులు ఈ విధానంలో సాగు చేసేందుకు ముందుకు వస్తున్నారు.

పెట్టుబడి, నీటి వినియోగం తక్కువే..



మెట్ట పద్ధతిలో ఒక హెక్టార్‌లో వరి సాగు చేశా. పెట్టుబడి ఎకరాకు సుమారు పది వేల వరకు తగ్గింది. విత్తనాలు విత్తిన పక్షం రోజుల పాటు జాగ్రత్తగా చూసుకుంటే దిగుబడి సైతం ఎక్కువగా ఉంటుంది. డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ వారు తోడ్పాటును అందిస్తున్నారు.

– ఇట్టే కృష్ణా రెడ్డి, రైతు, కన్నారావుపేట

పర్యావరణానికి మేలు



పెట్టుబడి, నీటి అవసరం తక్కువ.. దిగుబడి ఎక్కువ కావడంతో మెట్ట విధానంలో వరి సాగు చేసేందుకు ఎక్కువ మంది రైతులు ఆసక్తి చూపుతున్నారు. సంప్రదాయ పద్ధతిలో ఒక ఎకరాకు అవసరమైన నీరు, పెట్టుబడితో మెట్ట వరి సాగు విధానంలో సుమారు ఐదు ఎకరాల వరకు సాగు చేయవచ్చు. పర్యావరణానికి మేలు జరుగుతుంది.

– పరమేశ్వర్, ఏఓ, నల్లబెల్లి

ఆత్మీయ సమ్మేళనాలను జయప్రదం చేయండి



ఏర్పాట్లను పరిశీలిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

రాయపర్తి : మండలంలోని పలు గ్రామాల్లో నేడు (సోమవారం) నిర్వహించే బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనాలను విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు మూనావత్ నర్సింహానాయక్, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పెర్కవేడు, గణేష్‌కుంటతండా, మహబూబ్‌నగర్, రాగన్నగూడెం, కాట్రపల్లి, బురహాన్‌పల్లి, సన్నూర్, వెంకటేశ్వరపల్లి, జయరాంతండా, బాల్‌నాయక్‌తండా గ్రామాల బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనం సభా ప్రాంగణాల ఏర్పాట్లను వారు పరిశీలించారు. అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, ఆకుల సురేందర్‌రావు, పూస మధు, చిన్నాల రాజబాబు, బండి రాజబాబు, నలమాస సారయ్య, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, గుంషావళి, కత్తి సోమన్న తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

రాయపర్తి : పెయింటర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి రవివర్మ పెయింటర్స్ అండ్ ఆర్టిస్ట్ అసోసియేషన్ కృషి చేస్తోందని రాష్ట్ర అధ్యక్షుడు గన్నారపు రమేష్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని అంగడిప్రాంతంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవివర్మ పెయింటర్స్ అండ్ ఆర్టిస్ట్ అసోసియేషన్ కార్డులను సభ్యులకు అందించారు. మండల అధ్యక్షుడు ఎండీ యూసుఫ్, ప్రధానకార్యదర్శి కోట భిక్షపతి, సంయుక్త కార్యదర్శి ఆడపు రాధాకృష్ణ, సహాయకార్యదర్శి బందు రాజు, తాటికాయల సైదులు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం సీఎంఆర్‌ఎఫ్



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి

సంగెం : రాష్ట్రంలోని పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరంగా మారిందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసంలో సంగెం, గీసుకొండ, విలీన గ్రామాలకు చెందిన 66మంది లబ్ధిదారులకు రూ.22,29,500ల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలకు చెందిన వారు వైద్యం కోసం ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం ఎల్‌ఓసీ, సీఎం రిలీఫ్‌ఫండ్ అందిస్తు అండగా నిలుస్తోందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్‌ను పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు అందిస్తున్నామన్నారు. సీఎం కేసీఆర్ పేద ప్రజల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తు దేశంలో తెలంగాణ నెంబర్ వన్‌గా ఆదర్శంగా నిలుస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీలు సుదర్శన్ రెడ్డి, ధర్మారావు, సర్పంచ్‌లు సాగర్‌రెడ్డి, కిషోర్‌యాదవ్, బిచ్చా నాయక్, ఎంపీటీసీ నర్సింహస్వామి, నాయకులు దిలీప్‌రావు, శ్రీనివాస్, గోవర్ధన్‌గౌడ్, రాంగోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



యోగా చేస్తున్న చిన్నారులు

నర్సంపేట : యోగాతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని బ్రహ్మకుమారీ కల్పన అన్నారు. ఈ మేరకు పట్టణంలో ఆదివారం యోగాపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి నిత్యం యోగా చేయడం వల్ల శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. యోగాతో జ్ఞాపక శక్తి మెరుగుపడుతుందని తెలిపారు. అనంతరం యోగా మాస్టర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సదానందం బాపూజి, సరిత, వంశీకృష్ణ, వాణి, కిశోర్, వీరస్వామి, చక్రపాణి, రామనాథం, వీరలింగం, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ


నర్సంపేట : నర్సంపేటలోని 13వ వార్డుకు చెందిన బ్రాహ్మణపల్లి ఊర్మిళ ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. కాగా ఊర్మిళ మృతదేహంపై కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి పూలమాల వేసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. 14వ వార్డు కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, శ్రీరామోజు మురళి, కర్ణాకర్ ఉన్నారు. అలాగే బీజేపీ పట్టణ అధ్యక్షుడు బాల్నె జగన్, ప్రధాన కార్యదర్శి కొంపెల్లి రాజు, దామెర ఆకాష్, గణేష్, సాయివెంకట్‌లు మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు.

చెన్నారావుపేట : మండల కేంద్రానికి చెందిన దొంతి మల్లయ్య, గొడిశాల కమలమ్మ, కాముని వీరయ్య, మత్రి సాంబయ్యలు ఇటీవల మృతిచెందారు. కాగా ఆదివారం మృతుల చిత్రపటాలకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కంది కృష్ణారెడ్డి, మహ్మద్‌రఫీ, సర్పంచ్ మల్లయ్య, రాంరెడ్డి, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

మామిడితోట దగ్ధం

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లి గ్రామానికి చెందిన నాంపెల్లి ఐలయ్య తనకున్న రెండు ఎకరాల్లో మామిడి తోట సాగు చేస్తున్నాడు. దీంతో పాటు చుట్టు పక్కన టేకు మొక్కలను నాటారు. కాగా ఆదివారం గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో మామిడితోట, మోటార్, డ్రిప్ దగ్ధమైంది. దాదాపు రూ. లక్ష వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని వాపోయాడు.

నాణ్యత లేని కోడిగుడ్ల పంపిణీ



వర్ధన్నపేట : అంగన్‌వాడీ సెంటర్‌లో లబ్ధిదారులకు నాణ్యత లేని కోడి గుడ్లను పంపిణీ చేస్తున్నారని ఎంసీపీఐ(యూ) వరంగల్ డివిజన్ కార్యదర్శి మందరవి అన్నారు. వర్ధన్నపేట పిరంగిగడ్డ ప్రాంతంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో ఆదివారం గర్భిణులకు గుడ్లను పంపిణీ చేశారు. గుడ్లను ఉడికిస్తే ప్లాస్టిక్ మాదిరిగా సాగుతున్నాయని గర్భిణి పబ్బాల శ్రీలేఖ తెలిపింది. ఈ సందర్భంగా గుడ్లను పరిశీలించి ఆయన మాట్లాడుతూ గర్భిణులు, చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం ఇలాంటి వాటిని ఎలా ప్రోత్సహిస్తోందని ప్రశ్నించారు. ఆరోగ్యం మాట దేవుడెరుగు ఆ గుడ్లు తింటే అనారోగ్యం పాలవడం మాత్రం ఖాయంగా కనిపిస్తోందన్నారు. కుళ్లిపోయిన గుడ్లను సెంటర్లకు పంపిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని దుయ్యబట్టారు. తక్షణమే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

జీపీ భవన నిర్మాణానికి శంకుస్థాపన



గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ప్రజా ప్రతినిధులు

పర్వతగిరి : తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతోనే గిరిజన తండాలు ప్రత్యేక పంచాయతీలుగా గుర్తించబడ్డాయని ఎంపీపీ లూనావత్ కమలపంతులు, జిల్లా కోఆప్షన్ సభ్యుడు సర్వర్, సర్పంచ్ రమేష్ నాయక్ అన్నారు. ఈ మేరకు మండలంలోని ఇస్లావత్‌తండా గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ఆదివారం నాయకులు, ప్రజాప్రతినిధులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అనంతరం గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి తన సొంత స్థలం నుంచి మూడు గుంటల(03) కేటాయించిన దాత సర్పంచ్ రమేష్‌నాయక్‌ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఇంజనీర్ బానోత్ కవిత, పంచాయతీ కార్యదర్శి కృష్ణంరాజు, ఉపసర్పంచ్ పీర్యా నాయక్, వార్డు సభ్యులు రవీందర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కేసులు ఉపసంహరించుకోవాలి



మాట్లాడుతున్న సురేష్

ఖానాపురం : ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు, హిందుత్వ ఫాసిస్టు దాడులకు వ్యతిరేకంగా మాట్లాడిన పీఓడబ్ల్యూ జాతీయ కన్వీనర్ సంధ్యక్క పై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని పీవైఎల్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి ధనసరి సురేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలో పీవైఎల్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులను నిలదీసి అడిగుతున్నందున సంధ్యక్కతో పాటు 152 మందిపై కేసులు పెట్టడం దుర్మార్గమన్నారు. ములుగు జిల్లా తాడ్వాయి పోలీసులు పౌరహక్కుల నేతలు, మేధావులు, ఆదివాసీ సంఘాల నాయకులపై కుట్రపూరిత కేసులను వెంటనే ఎత్తివేయకుంటే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు బొమ్మెర భిక్షపతి, నాగరాజు, నవీన్, రాజేందర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

స్వర్గరథం అందించడం అభినందనీయం



స్వర్గరథాన్ని కార్యదర్శికి అప్పగిస్తున్న ఎమ్మెల్యే

నల్లబెల్లి : ఫాదర్స్ డే సందర్భంగా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గ్రామ పంచాయతీకి స్వర్గరథం అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. నల్లబెల్లి సర్పంచ్ నానబోయిన రాజారాం తమ తల్లిదండ్రులు బుచ్చక్క–ఓదెలు జ్ఞాపకార్థం స్వర్గరథాన్ని ఆదివారం ఎమ్మెల్యే చేతుల మీదుగా జీపీ కార్యదర్శికి అందించారు.

బాధితుడి కుటుంబానికి పరామర్శ

మండల కేంద్రానికి చెందిన కాటం కొంరారెడ్డి(65) మృతిచెందగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎంపీడీఓ విజయ్ కుమార్, ప్రవీణ్ గౌడ్, సర్పంచ్ రాజారాం, ఎంపీటీసీ జన్ను జయరావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భూమి పూజ

నర్సంపేట : నర్సంపేటలోని పదో వార్డులో నిర్మించనున్న బీసీ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి ఆదివారం స్థానిక కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్, 9వ వార్డు కౌన్సిలర్ రాయిడి కీర్తిదుశ్యంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఎదురబోయిన రామస్వామి, మామిడాల భిక్షపతి, వలుస సత్యనారాయణ, ఎదురబోయిన నవీన్, పున్నం రాజు, పస్తం కృష్ణ, ఆరెపల్లి బాబు, ముస్కు రాజేందర్, ఆవుల శ్రీకాంత్, మామిడాల శివ, కొలువుల వెంకన్న, వలుస ఆదినారాయణ, కొలువుల హరీష్ ఉన్నారు.

ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు



నర్సంపేట రూరల్: పంప్ ఆపరేటర్లను సన్మానిస్తున్న సర్పంచ్, వార్డు సభ్యులు



ఖానాపురంలో..



రాయపర్తి: మండలకేంద్రంలో..



వర్ధన్నపేట: బస్సులకు జెండా ఊపి ప్రారంభిస్తున్న ఆంగోత్ అరుణ

ఖానాపురం : తెలంగాణ ప్రభుత్వం ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తోందని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు అన్నారు. ఈ మేరకు మండల వ్యాప్తంగా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంచినీళ్ల దినోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా ర్యాలీలు నిర్వహించారు. ఖానాపురం, రాగంపేట గ్రామాల్లో జరిగిన వేడుకల్లో ఎంపీపీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మిషన్ భగీరథ పథకం ద్వారా నీరు అందిస్తూ మంచినీటి సమస్య లేకుండా చూస్తుందన్నారు. కార్యక్రమాల్లో ఎంపీడీఓ సుమనవాణి, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, మౌనిక, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా మంచినీళ్ల పండుగ

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని అన్ని గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం మంచినీళ్ల పండుగ ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో పంప్ ఆపరేటర్లను శాలువా, మెమెంటోతో సన్మానించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తిలో..

రాయపర్తి : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలకేంద్రంతోపాటు గ్రామాల్లో ఆదివారం మంచినీళ్ల పండగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీఓ కిషన్, సర్పంచ్ నర్సయ్య, ఎంపీటీసీ ఐత రాంచందర్, ఏఈ అనూష, కాంచనపల్లి వనజారాణి, ఎండీ నయీం, ఎండీ ఉస్మాన్, రామారావు పాల్గొన్నారు.

వర్ధన్నపేటలో..

వర్ధన్నపేట : దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ధర్మసాగర్ రిజర్వాయర్ వద్ద నిర్వహించే మంచినీళ్ల దినోత్సవానికి ఆదివారం వర్ధన్నపేట మండలంలోని గ్రామాలు, పట్టణ ప్రజాప్రతినిధులు తరలివెళ్లారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఆంగోత్ అరుణ, తూళ్ల కుమారస్వామి, అన్నమనేని అప్పారావు, పులి శ్రీనివాస్, ఎంపీటీసీలు, వార్డు కౌన్సిలర్లు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ శ్రేణులు ఉన్నారు. అలాగే మండలంలోని ఉప్పరపల్లిలో ఆదివారం మంచినీటి దినోత్సవాన్ని సర్పంచ్ ఆరెల్లి స్రవంతి అధ్యక్షతన నిర్వహించారు. ఉప సర్పంచ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా మంచినీళ్ల సంబరాలు..

దుగ్గొండి : తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని మండలంలోని 34 గ్రామాలలో ఆదివారం మంచినీళ్ల దినోత్సవ సంబురాలు నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల నుంచి వాటర్ ట్యాంక్‌ల వరకు ర్యాలీ నిర్వహించారు. ఉత్తమ పంప్ ఆపరేటర్‌లకు, నీటిని పొదుపుగా వాడిన గృహిణులకు అవార్డులను అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ కాట్ల కోమల, ఎంపీడీఓ కృష్ణప్రసాద్, ఎంపీఓ శ్రీదర్‌గౌడ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం మంచినీటి దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ వాటర్ ట్యాంకుల వద్ద నీటిని పొదుపుగా వాడుకున్న కుటుంబాలను సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, తదితరులు ఉన్నారు.



దుగ్గొండి: గిర్నిబావిలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ, అధికారులు



దుగ్గొండి: మరిపెడ సభకు వెళ్తున్న బాధ్యులు



వర్ధన్నపేట: ఉప్పరపల్లిలో..

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఖానాపురం : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఒకే చోట కలుసుకొని పాతజ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఉత్సాహంగా గడిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2004–2007 వరకు చదువుకున్న విద్యార్థులు హాజరై సంతోషంగా గడిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు మలహల్‌రావు, కవిత, రాజశ్రీ, మల్లేశ్‌చంద్ర, సారంగపాణి, సాంబయ్య, విద్యార్థులు నాగమణి, రాణి, శాంభవి, రాధిక, శ్రీలత, శివనరేష్, కన్నె రాజు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.